ఆ శో హ

శ్రీ పి. తిరుపతిరావు

చల్లని సాయంత్రం – పూలచెట్లు నెమ్మదిగా తల లూపుతున్నాయి. పక్షులు ఆ కొమ్మనుండి ఈ కొమ్మకు ఎగురుతూ నృత్యం చేస్తున్నాయి. పూల మొక్కల మధ్య వాలుకుర్చీలో ఇరవై రెండేండ్ల శకుంతల మనస్సు హత్తుకపోయో "అన్నా కెరినినా" చదువుతుంటే, పుస్తక భాషలోని భావాలకు ఆమె ముఖంలో అనేక భావాలు మారుతున్నాయి. ఆమె వంపుసొంపులను కప్పే జార్జెట్ చీర గాలికి రెపరెప లాడుతూ కాటుక కళ్ళతో పుస్తకాన్ని దీక్షగా చదువుతుంది.

శకుంతల స్నేహితురాలు, భారతి వచ్చి కుర్చీ వెనుకగా నిలబడివుంది. శకుంతల పుస్తకాన్ని తప్ప ఇతర ప్రకృతిని మరచిపోయింది. భారతి నెమ్మదిగా గొంతు సవరించుకొంది. శకుంతల ఉలిక్కిపడి "ఎవరు?" భారతా, కూర్చో అంటూ కుర్చీ చూపించింది. కాని భారతి, కుర్చీలో కూర్చో లేదు. మాట్లాడలేదు.

"పరధ్యానంలో పడి మరచిపోయాను. కోపం వచ్చిందా?" భారతి మాట్లాడలేదు.

'ఏమిటి భారతి రోజూ కలకలలాడుతుండే దానివి, నీ ముఖంలో మౌనం గూడు కట్టుకొంది. నే నేమైనా నిన్ను నొప్పించానా!' భారతి మౌనంగా ముఖంలో ఏ ఉద్వేగం కనిపించనీయకుండా చేతిలో వున్న మడతపెట్టిన కాగితాన్ని 'టీ' పాయ్‌మీద పెట్టి చరచరా నడచి వెళ్ళిపోయింది. శకుంతల నిశ్చేష్టురాలయింది. ఏమిటీ భారతి వింతప్రవర్తన – తనకు స్నేహితురాలేగాక, తనకు వదిన కాబోతుండే? ఏమిటి వింతధోరణి అనుకుంటూ 'టీ' పాయ్‌మీద వున్న వుత్తరాన్ని తీసుకొని చదవసాగింది.

ప్రియశకుంతల, విధి సరిగ్గా మాస్తే నన్ను వదినా అని పిల్చేదానివి. ఈనాడు తోడులేకుండా, ఒంటరిగా ఎందుకొచ్చాననుకుంటున్నావ్ కదూ! హృదయాన్ని రాయి చేసుకొని నీవద్దకు రాకూడదనుకున్నాను. ఇప్పుడు కాకపోయినా పెండ్లయిన తర్వాతనైనా నీ దగ్గరకు రాకతప్పదు.

ఒకనాడు నా హృదయ కుసుమోద్యానంలో ఆశలనేకం చుట్టుకొని – ఊహాలు పువ్వు పొంగ్గలంగా చిగురించబోయాయి. ఆనాడు మీ అన్న శ్రీపతిని కలుసుకోనకుండా వుంటే ఇట్లా బాధపడేదాన్నీ కాదేమో! భవిష్యత్తు మాదేనని భ్రమించి – ఆనందానందంతో అనురాగడోలికల్లో సోలిపోవాలని – జీవితలోతుల్లో దిగి – మధురస్వప్నాలను గాంచాలని ఉవ్విళ్లూరాను.

కాని ఆ లోతులు - అగాధాలని నేడు అనుకో వలసి వచ్చింది శకుంతల. నా ఆశలు తెగిన గాలిపటాల్లా, చిన్నపిల్లల పిచ్చుక ఇసక గూళ్లు లా అయ్యాయి.

"నా ధోరణి నీకు అర్థరహితంగా కనిపిస్తుంది కదూ? నిజమే." నిజంగా నా జీవితంలో- ఎన్నడు ఇట్లు జరుగుతుందని అనుకోని సంఘటన జరగబోతుంది. దానికి కారణం ఎవ్వరకేది–అప్రస్తుతం– నా విధివిలాసం – కర్మ. అంతే.

నీకు వయస్సు వచ్చేనాటికి - మీ తల్లిగారు పసుపుకుంకంతో ఈ లోకం విడిచిపెట్టింది. ఈనాడు మీ నాన్నగారిది ఒంటరి జీవితం.

గతంలో నన్ను నీకు వదినకావాలని ఎక్కిరించేదానివి. ఆ భాగ్యం నేనూ నోచుకోలేదు శకుంతల. నీకు వదినగా రావలసిన నేను తల్లిగా రాబోతున్నాను.

"ఏం? నీకు ఆశ్చర్యంగా వుందా?"

నన్ను అసహ్యించుకుంటావని తెలుసు. ఆ సంగతి నాకు తెలిసికూడా, గుండెల్లో గునపాలతో పొడుస్తున్నట్లున్నా - ఇక నాకు వేరే మార్గంలేదు. నా కన్నీటిగాథ నీకు తెలియజేస్తే - గుండెల్లో భారం తగ్గుతుందని – అపార్థం చేసుకోవని ఈ వుత్తరాన్ని రాయగలిగాను.

"పాతిక సంవత్సరాల బీదయువకుని కంటే – అరవై సంవత్సరాల ధనంవున్న - వృద్ధుడే నయం" అన్న మా నాన్నగారి అభిప్రాయంతో ఏకీభవించక తప్పలేదు. వాటికి కారణం - బీద నికృష్టపు కుటుంబంలో పుట్టడమే, నే చేసిన పాపం.

"ఏకీభవించకపోతే!"... నా బ్రతుకు శాఖాగ్రంలో విషాదం అనే విషంతో నిండిన - విధి అనే నాగు కాటు వేయడానికి సిద్ధంగా వుంది.

"ధన పిశాచికి నా సౌభాగ్యాన్ని తాకట్టు పెడుతున్నారు." తాకట్టు పెట్టకపోతే, ఆర్థికంగా మా కుటుంబం పతనమయి పైగా పైకి రావలసిన చిన్నవాళ్ళ జీవితాల్ని మొదలంట నరకిన దాన్నవుతాను శకుంతల.

"నేను హృదయం — నీతిలేని రాతిగుండెవాడనని అంటావ్? జీవితంలో ఆశల్ని లేపి - వాటికొక స్వరూపం యివ్వలేక — బ్రతుకును గతుకు రహదారి చేసి - అనురాగాల్ని అధఃపాతాళంలోకి శాశ్వతంగా సమాధిచేసి చేతులు కడుక్కున్న మీ అన్నగారు శ్రీపతిదా? రాతిగుండె! నాదా? నేను లేకపోతే తాను జీవించలేనని — నేనే సమస్తమని — ఆఖరి ప్రేమలేఖ — కేకపోతు గాంభీర్యంగా వ్రాశాడు.

బహుశ శ్రీపతిగారి దృష్టిలో — పురుషులు స్త్రీని నమ్మించి, దేశోద్ధారకునిలా కబుర్లతో ఉద్ధరించే విధానం - సంస్కరణ ఇదే కాబోలు.

"ఇప్పుడు చెప్పు శకు... ఎవరిది? పాషాణ హృదయం! యిప్పటికైనా నా యదార్థాన్ని గ్రహిస్తే, కనికరం చూపిస్తావని నమ్మకం నాకుంది.

శ్రీపతి రాసిన వుత్తరంలో వున్న ఒక్కమాట — ఆఖరి క్షణంలో మీ తండ్రి ఎదుట అనివుంటే, నా జీవితయానం, మరొకవిధంగా పయనించేదేమో? ప్రణయమూర్తిగా ఆరాధిస్తున్న శ్రీపతిని. కొడుకుగా ఎట్లా పిలవను? ప్రేమించిన పడతిని పరిణయమాడతానని చెప్పలేని బలహీనుడు — శ్రీపతి యింటికి తల్లిగా ఎట్లా రావడం?

"సుడిగాలికి తెరచాప ఎత్తిన పడవ — పడిలేచే కడలి తరంగంలా వుంది."

చివరకు "మీకు తల్లిగా" — మీ తండ్రికి 'భార్యగా' వెళ్ళడానికే నిశ్చయించుకొన్నాను.

"గత్యంతరంలేక! పతనమయ్యే మా కుటుంబాన్ని కళ్ళారా చూస్తూ సహించలేక... భవిష్యత్తు భగవంతుడే నిర్ణయించాలి.

నాకొకప్పుడు వాగ్దానం యిచ్చావ్. నా పెండ్లి ఎక్కడ జరిగినా, వస్తానన్న నీ వాగ్దానం. పెండ్లికి వేసిన పచ్చని తోరణాల పందిరిలో - నా నొసటన పెట్టే ఎర్రని తిలకాన్ని అన్నా-చెల్లెలు ఆనందించడానికి మీ యింటివద్దే పెండ్లి జరుగుతుంది. నా బాధ — బ్రతుకుశోధ ఆ బాజాబజంత్రీల సమ్మేళనంలో మీకు వినిపించవులే! నా పసుపుకుంకుమ పదికాలాలపాటు నిలవాలని, పచ్చని పందిరిలో కూతురుగా వచ్చి — కాబోయే ఈ చిన్నారి తల్లిని దీవించుతావని నీ వాగ్దానాన్ని నిలబెట్టుతావని తలుస్తాను."

ఇట్లు
అభాగ్యవతి
"భారతి"

వుత్తరం చదువుతూన్నప్పుడూ శకుంతల కళ్ళలో నీళ్ళు తిరిగాయి. వుత్తరం మసకమసకగా కనిపిస్తుంది. పైటచెంగుతో కళ్లను తుడుచుకొంటుండగా, వాలుజడలో నలంకరించుకున్న గులాబిపూవు విచారంలో వడిలోపడి వడిలిపోయింది. ఆపుకుందామని ఎంత ప్రయత్నించినా, రెండు కన్నీటి చుక్కలు చెక్కిళ్ళ క్రిందగా జారి — చంటిపిల్లలా ఏడ్వసాగింది శకుంతల.

"తన కొడుకు భవిష్యత్తుకోసే తండ్రి ప్రవర్తన పట్ల — ఆమె పెదవులు అసహ్యంగా కంపించాయి!" దీనిలో ఏదో మోసం వుంది! వయస్సు ముదిరిన ముసలితండ్రికా పెండ్లి! ఇప్పుడే బయలుదేరి తండ్రిని అడిగి — చనిపోయిన తల్లికి — అపచారం జరుగకుండా చూడాలి! భారతిని రక్షించాలి! అన్న శ్రీపతి చేతకానితనానికి లోలోపల సిగ్గుపడింది.

పుట్టిల్లు - అత్తవారిల్లు — ఒక్కేవూరు కావడం మూలాన్న — అత్తగారితో చెప్పి, భర్తను తోడు తీసుకొని అరగంటలో పుట్టిల్లు చేరింది. అక్కొస్తుందే! అని అరుస్తూ దగ్గరకొచ్చిన తమ్ముణ్ణి ఎత్తుకొని ఇంట్లోకి వెళ్ళింది —

సన్నగా — మధురంగా — సితార్ ధ్వనులు మేడ పైనుండి వినవస్తున్నాయి — అన్నయ్య పైనే వున్నాడని కోపంతో, శబ్దంతో మెట్లెక్కి పైకి వెళ్ళి, అప్పుడే ఉదయిస్తున్న తారలను కిటికీలోంచి చూస్తూ - సితార్ మీద హాయిగా వ్రేళ్ళను ఆడిస్తూన్న శ్రీపతిని చురచురా చూచింది.

"అన్నయ్యా!" అని అరచింది శకుంతల.

శ్రీపతి ఉలిక్కిపడి అటు తిరిగాడు - "యిప్పుడేనా రావడం? ఏమిటో అంత కొంపలంటుకున్న పని" అన్నాడు నవ్వుతూ.

"కొంపలంటుకొని — ఆ మంటల్లో కొందరి బ్రతుకులు దగ్ధమౌతున్నాయ్ నీవల్ల".

"నావల్లా!" ఆమె మాటకు నిర్ఘాంతపోయాడు. సితార్ భయంకరంగా మ్రోగి తీగ తెగిపోయింది.

"ఆఁ నీవల్లే! ఈ వుత్తరాన్ని చదువు" అంటూ శ్రీపతి చేతికి వుత్తరాన్నిచ్చింది శకుంతల. శ్రీపతి కళ్లు, ఉత్తరంలో ప్రతి పంక్తిని తదేకంగా చూస్తున్నాయ్. ప్రతి క్షణానికి మారుతున్న భావముద్రలని తదేకంగా గమనిస్తుంది శకుంతల. శ్రీపతి ముఖం వాడిపోయింది. వణికే వ్రేళ్లతో ఉత్తరాన్ని గట్టిగా పట్టుకొని గాయపడిన జంతువులా బాధపడసాగాడు. ముఖం ప్రక్కకు తిప్పుకున్నాడు.

"ముఖం అట్లా పెట్టావేం! నమ్మించి నాశనం చెయ్యడం తెలుసు. పైగా ఆడదానిలా ఏడుపెందు"కన్న శకుంతల మాటలకు, శ్రీపతి ఆవేశాన్ని ఆపుచేసుకోలేక అదిరే పెదవులతో ఏదో చెప్పబోయి - చెప్పలేక — బోనులోని సింహంలా అటూ ఇటూ తిరిగి కిటికీ ప్రక్కకు వెళ్ళి —

"ఈ వుత్తరాన్ని నమ్మలేకపోతున్నాను చెల్లీ! శ్రీపతి మాటల్లో స్వరం గాద్గదికమైంది. చెల్లీ. ఈ వుత్తరం నా గుండెల్ని అడకత్తెరలో ఎవరో నొక్కుతున్నట్టుగా వుంది. భారతి ఇచ్చిన వాగ్దానం కాదనలేదు. నాన్న నా జీవితంలో గారుచిచ్చు పెడతాడని ఊహించుకోలేకపోయాను. నామాట నమ్ము చెల్లీ."

"అన్నాయ్! నన్నెందుకు నమ్మించాలని ప్రయత్నిస్తావ్ — నీవు భారతిని ప్రేమించడం, నిజమనుకొన్నాను కాని, మోసకారివని తెలిస్తే — నీ గుట్టు బట్టబయలుచేసి - ఆమెను నాశనం కాకుండా కాపాడేదానిని. నీ అన్న యిటువంటివాడంటే — ఆమె ముందు ఎట్లా తలెత్తడం చెప్పు — భారతి ఈ యింటికి తల్లిగా వచ్చి, ముద్దుముచ్చటలు తీరకముందే — ఉరి పోసుకొని చచ్చిన తర్వాత తెలుస్తుందన్న శకుంతల మాటలకు — శ్రీపతి ఒక్కసారి బిగ్గరగా "చెల్లీ, నన్నింత కాలం అన్నగా అర్థం చేసుకుంది ఇంతేనా? భారతిని నా హృదయరాణిగా చేసుకొని — నా బ్రతుకంతా ఆమె సన్నిధిలో గడపాలని, కలలు గన్న నేను ఆమెను నానుండి ఎట్లా దూరం చేసుకోవాలి? తల్లిగా స్వీకరించి ఆమె బ్రతుకును దగ్ధం చెయ్యలేను. అయ్యో భగవంతుడా! నన్నింత పనికిమాలినవాడిగా — మోసకారిగా చిత్రించావేమిటి?" అంటూ వలవలా ఏడ్వసాగాడు. బాధతో మనిషి మెలితిరిగిపోయాడు. అతను పొందే బాధలోని జాలి, శకుంతలను తిరిగి నోరు తెరనీయకుండా చేశాయి.

"ఏవోయ్, సుబ్బారావ్ - అమ్మాయి కూడా వచ్చిందా?" అన్న తండ్రి మాటకు - పైనవున్న — శ్రీపతి, శకుంతల గుండెలు గతుక్కుమన్నాయ్. ఒక్కొక్క మెట్టు ఎక్కుతున్న శబ్దం యిద్దరిని కలవరపరిచింది. ఏదో చెయ్యాలని వచ్చిన శకుంతల — తండ్రితో అటో యిటో తేల్చుకోవాలనుకొన్న శ్రీపతికి, తండ్రి రాక యిద్దరి గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నట్లనిపించింది.

అల్లుడు సుబ్బారావ్‌తో పైకివచ్చిన బసవరాజుకు వారిద్దరి పరిస్థితి అర్థంకాలేదు. ఏరా! శ్రీపతి బావొస్తే మంచి చెడ్డ చూడకుండా ఇక్కడే వుండిపోయావ్ — అలా కూర్చోవోయ్ సుబ్బారావ్ — ఏమిటీ విశేషాలు!

"సమాధానం శూన్యం" అన్నా చెల్లెలిద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకుంటున్నారు.

"ఏం లేదు నాన్నా."...

"ఏం లేకపోవడమేమిటి; నువ్వు చెప్పమ్మా." శకుంతల కూడా మౌనం వహించింది.

(సశేషము)

ఉచితము

మా డీలక్స్ అమెరికన్ బాల్ కాలా తేల్ నెం. 555ను ఉపయోగించిన మీ కేశములు ఎప్పటికీ నల్లగా వుండును. ఈనూనె బట్టతలవారు వాడిన వెంట్రుకలు నల్లగా పొడవుగా పెరిగి, వంపులు తిరిగి, ప్రకాశవంతముగా వుండును. **ఒక సీసా వెల రు. 2/50, పోస్టేజి రు. 1/50** అదనము. పూర్తి కోర్సు 3 సీసాల ఖరీదు రు. 7/-పోస్టేజి ఉచితము.

మా బాల్ కాలా తేల్ ప్రఖ్యాతి కొరకు ఒక సీసాకు అందమైన గడియారము, 5 సం॥ గ్యారంటీగలది మరియు ఒక బంగారు వుంగరము ఉచితముగా యివ్వబడును. 3 సీసాలకు 3 గడియారములు 4 వుంగరములు యివ్వబడును.

నోటు:- మీ అడ్రసును ఇంగ్లీషులో పెద్ద అక్షరములతో వ్రాయవలెను.

Navjivan Pharmacy (G. P. H)
Adarsh nagar, Azadpur Delhi

అపోహ

శ్రీ పి. తిరుపతిరావు

(గత సంచిక తరువాయి)

—✻—

ఏమిటీ కొండపల్లి బొమ్మల్లా మౌనం వహించారు? అన్న బసవరాజుగారి మాటకు అల్లుడు సుబ్బారావ్ -

"చల్లకొచ్చి ముంత దాచడమెందుకండీ! మామగారు మీరు పెద్దవారు. మాబోటి కుర్రవాళ్ళకు బుద్ధి చెప్పవలసిన మీరే యిలా చేస్తారనుకోలేదు!" అన్నాడు

"చెయ్యడం ఏమిటయ్యా! సంగతి చెప్పకుండా- నేనేం చేశాను."

"ఏం చేశారని అంటారేమిటి? శకుంతలా, ఆ ఉత్తరం యేది?" అని సుబ్బారావ్ శకుంతల దగ్గర కెళ్ళాడు. శకుంతల చరచరా అన్నగారి చేతిలోవున్న ఉత్తరాన్ని తీసుకొని సుబ్బారావ్ కిచ్చి ప్రక్కనున్న గదిలోకి వెళ్ళిపోయింది —

ఈ పరిస్థితి బసవరాజుకు అగమ్యగోచరంగా వుంది. ఆశ్చర్యంగా అల్లుడి చేతిలోవున్న ఉత్తరాన్ని అందుకొని మడత విప్పి చదవసాగాడు —

అధికారం చేతిలో ఉందికదా అని పెద్దవాళ్ళ యిష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తారు. వాళ్ళది పాషాణ హృదయం - అవును చేసుకుంటాను నా యిష్టం అని మొండికేస్తే ఏం చెయ్యడం! ఏం చెయ్యాలి? ఈ ఆలోచనలు శ్రీపతి మెదడ్లో రైళ్ళలా పరుగెత్తసాగాయి -

మామగారి నోటినుంచి యేంమాట వస్తుందా అని తదేకంగా చూస్తున్నాడు సుబ్బారావ్ —

ఆ ఉత్తరం ఆమూలాగ్రంగా చదివి ఒక్క నవ్వు నవ్వాడు. కాని ఆ నవ్వులో ఏం భావం కనిపించకుండా వుండడానికి ప్రయత్నించాడు బసవరాజు — కాని ఏదో ఒక భావాన్ని వ్యక్తంచేయడం తన విద్యుక్తధర్మం అని కోపాన్నే చూపించింది అతని ముఖం. ఉత్తరం మడచి జేబులో పెట్టుకొని.

"ఊఁ ఏమంటారోయ్ మీరు. బాగుంది. దండయాత్ర లేవదీశారన్నమాట. అవును. నేను వాళ్ళమ్మాయిని చేసుకుంటానని చెప్పలేదు. వాళ్ళనాన్న నా దగ్గరకొచ్చి అడిగాడు. ఊఁ అన్నాను. తప్పా- చెప్పండి - మాట్లాడరేం? నే చేసింది తప్పా?...

బసవరాజుగారి నోటంట వచ్చిన మాటకు, సుబ్బారావ్ కి శిఖరాగ్రాన్నుండి దొర్లిపోయినట్లయింది.

"ఏం మాట్లాడరేమోయి! - వకాల్తా పుచ్చుకున్నావుగా బావగారికి."

మొండికెత్తిన మామగారి సమాధానానికి — సుబ్బారావ్ గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లయింది. మాట్లాడలేక సోఫాలో కూలబడిపోయాడు.

"ఏరా శ్రీపతి, నే చేసింది తప్పా?" అంటూ బసవరాజు కొడుకు దగ్గరకు వెళ్ళాడు. కోర్టులో ముద్దాయిలా శ్రీపతి తలవంచుకున్నాడు.

"శకుంతల — శకుంతల" అన్న తండ్రి పిలుపుకు శకుంతల ఖంగారుపడుతూ వచ్చి ఎదుట నిలబడింది.

పరిస్థితులు ఏవిధంగా పరిణమిస్తాయో _ ఎవరికి ఏమీ అర్థం కావడంలేదు. యేదో ప్రళయం సంభవించే సూచన సూచిస్తోంది ఆ భయంకర నిశ్శబ్ద వాతావరణం.

"ఏవమ్మా నేనొక మాట అడుగుతాను. మీరు సరైన సమాధానం చెప్పండి" అన్న తండ్రి మాటకు— శ్రీపతి దడదడలాడే గుండెతో గోడకు చార్లబడ్డాడు. కిక్కురుమనకుండా సుబ్బారావ్, సోఫాలో సోలిపోయి పరిస్థితులకు కళ్ళప్పగించి వచ్చే ఫలితంకోసం ఎదురుచూస్తున్నాడు -

"అమ్మా. మీరిద్దరూ చిన్నపిల్లలు. ఊహ తెలియని మీ వయస్సులో _ మీ తల్లి మీయిద్దరిని నా కప్పచెప్పి - మనల్ని అన్యాయంచేసి ఈ లోకంనుండి వెళ్ళిపోయిన దగ్గరనుండి నా సుఖాన్ని త్యజించి — కళ్ళల్లో జ్యోతుల్లా చూచుకుంటూ, నా యవ్వనం, నా సౌఖ్యం అంతా మిమ్మల్ని పెంచి పెద్దవాళ్ళను చేయడానికి ధారపోశాను. మీరే నా భాగ్యం అని తలపోశాను. యేదోవిధంగా కాలం గడచిపోయింది. ఇంతవరకూ మీకోసం త్యాగం చేసినవాణ్ణి - నే నీ పని చేయటం తప్పా?... చెప్పమ్మా."

శకుంతల ఏమీ మాట్లాడలేకపోయింది.

"ఏరా శ్రీపతి - మాట్లాడవేం?... నే చేసింది తప్పా?... [illegible]

ప్రవహించేది. ఇన్నాళ్లు మీ సౌఖ్యంకోసం, మీ ఆనందంకోసం తన జీవితపు ఆఖరి రక్తపు చుక్కలు ధారపోసిన - నీ తండ్రి యీనాడు తన సుఖంకోసం. ఈ పని చేయడం తప్పా? మాట్లాడరేం?"

"పెద్దలు మీ మాటకు యెదురు చెప్పటం తప్పే గాని" యేదో చెప్పబోయి సుబ్బారావును మధ్యలో ఆపు చేసి.

"సుబ్బారావ్! కాని - అర్ధణా తీసెయ్యి - నేను వెళ్లి - ఆ అమ్మాయిని యిమ్మని అడగలేదు. అసలేం జరిగిందో చెప్తాను యిలా రా - అమ్మాయి నీవుకూడా యిట్రారా" శకుంతల - సుబ్బారావ్ బసవరాజుని అనుసరించి వరండాలోకి వెళ్లారు.

నాన్న మొండిపట్టు బట్టాడు. నాన్న సుఖం కోసం - భారతి జీవితాన్ని అధోగతి చెయ్యడమా? అవును చిన్నతనంనుండి ప్రేమతో పెంచిన తండ్రి మాట తప్పక శిరసావహించాలి. తప్పదు. కాని పాపం భారతి అన్యాయమైపోతుంది. యేం చెయ్యడం? ఎటూ తేల్చుకోలేక సందిగ్ధావస్థలో - కాలు కాలిన పిల్లిలా అటుయిటు తిరుగుతూ బాధ పడుతున్నాడు శ్రీపతి.

ముగ్గురూ లోపలికి వచ్చారు.

"ఇప్పుడు చెప్పండి, నే చేసింది తప్పా?

సుబ్బారావ్ - శకుంతల - లేదన్నట్లు - మౌనంగా తలూపారు. బావని - చెల్లెల్ని చూచిన శ్రీపతి పై ప్రాణం పైనే పోయినట్లనిపించింది.

"ఏం తప్పులేదు నాన్నా - తండ్రికోసం త్యాగం చెయ్యవలసిందే - కాని...మీరే ఆలోచించండి - ఆ అమ్మాయి బ్రతుకు...అన్న" నసుగుతూ అన్న శ్రీపతి మాటకు - బసవరాజు

"అయితే ఆ అమ్మాయి జీవితం నాశనమౌతుందని నీ కిష్టంలేదు. అంతేనా?" అన్న బసవరాజు మాటకు - శ్రీపతి

"కా...కాదు. యింకెవరయినా అయితే బాధ పడేవాణ్ణి కాదేమో!" అంటూ తండ్రి ముఖం చూడ లేక తలవంచుకున్నాడు శ్రీపతి.

"అయితే - ఆ అమ్మాయి నీకు తెలుసా?" కళ్లద్దాల వెనుకగా కూతురిని, అల్లుడిని హాస్యంగా చూసి అన్నాడు బసవరాజు.

"నాన్న - క్షమించండి...మీరు నన్ను తప్పుగా భావించకండి...ఆ...ఆ...అమ్మాయిని ప్రేమించాను" అన్నాడు బాధపడుతూ శ్రీపతి..

"అంహాం ప్రేమ వ్యవహారాలలో దిగావన్న మాట - ఒరే శ్రీపతి! యేది యేమైనా ఆ అమ్మాయి యీ యింటి మహాలక్ష్మి కావాలి. యిదే నా నిశ్చయం. మీకిష్టం వున్నా, లేకపోయినా సరే!" అంటూ కోపంగా బసవరాజు ప్రక్కగదిలోకి వెళ్లాడు.

శ్రీపతి దీనంగా చెల్లెల్ని, బావని చూచాడు. "శకుంతల, నాన్న మొండిగా ప్రవర్తిస్తున్నాడు. తన తండ్రికోసం - సుఖంకోసం - తాను త్యాగం చెయ్యవలసిన ధర్మం వున్నా - భారతి సౌఖ్యంకోసం - వ్యతిరేకించక తప్పు"దన్న శ్రీపతి మాటకు శకుంతల- సుబ్బారావు విరగబడి నవ్వారు.

ఆ నవ్వు అర్థంకాని శ్రీపతికి వాళ్ళపై కోపం వచ్చి "ఎందుకలా నవ్వుతారు" అన్నాడు గట్టిగా.

నవ్వులు - ఆగాయి.

"నేను భారతిని చేసుకుంటాను. యేది యేమైనా సరే!" అని పిచ్చిగా అరిచాడు శ్రీపతి.

"చేసుకో" అన్నాడు హాస్యంగా సుబ్బారావ్.

"ఏమిటా వేళాకోళం" ఎలక్కి ప్రాణం పోతుంటే - అంటూ శకుంతల ఉడికించింది.

"వేళాకోళం కాకపోతే మరేమిటి! మీ నాన్న మాత్రం ఏమన్నాడు. ఆ అమ్మాయి ఈ యింటికి మహాలక్ష్మి కావాలన్నాడు. ఈ యింటి దీపమవ్వాలన్నాడు. ఆ మాటల్లో తప్పేముంది?" అంటూ నెమ్మదిగా మాట్లాడాడు సుబ్బారావ్.

"ఏమీ అర్థంకాక ఒక నిముషంసేపు మాట్లాడని శ్రీపతి, "మరి భారతి వుత్తరం" అన్నాడు ఆశ్చర్యంగా.

"అంతా అపోహ" అని గాంభీర్యంగా విని పించింది ప్రక్కగదిలోంచి బసవరాజు గొంతు.

"ఒరే శ్రీపతి! నీ తండ్రి నీవనుకున్నంత నీచుడు కాడు. నీవు ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నట్లు నాకు తెలుసు. తన బిడ్డల సుఖంకోసం - తన సుఖాన్ని విసర్జించిన నీ తండ్రి - నీ ప్రేమకు అడ్డురాలేదు. భారతి తండ్రి మన యింటికొచ్చినప్పుడు పెళ్లి విషయం చర్చించాడు. నీ విషయం తెలుసుకొన్న నేను - "మీ అమ్మాయి నా యింటికి రాణిగానే

"అభ్యంతరమా" అని భళోక్తిగా అన్నా — అదే ఈ అపోహకు దారితీసింది.

"మరి యిప్పుడు నామీద" మాటలురాక తడుముకుంటూన్న శ్రీపతి మాట మధ్యలో "నటన" తన కొడుకు ఆత్మస్థైర్యం పరీక్షించడంకోసం తండ్రి ధరించిన పాత్ర యిది అన్నాడు సుబ్బారావ్ తల గోక్కుంటూ.

"నాన్న" అంటూ ఒక్కసారి తండ్రిని కౌగలించుకొన్న శ్రీపతిని వీపుపై తట్టుతూ —

"పిచ్చివాడా! ఇప్పటికైనా ఈ నాన్నను అర్థం చేసుకుంటే సరి!" అన్న బసవరాజు మాటకు—

"మొత్తానికి నటులనిపించారు మామగారు" అన్నాడు సుబ్బారావ్ భళోక్తిగా —

"అనిపించడమేమిటోయ్. కనబడుతుంటే, యిప్పుడు అలవాటు తప్పిందికాని యిరవై యేళ్ళ అనుభవం మరి" కూతురువంక క్రీగంటిగా చూస్తూ —

"మీరు మాత్రం తక్కువవారా? మీ పాత్ర మీరు నిర్వహించారుగా" అన్న శకుంతల మాటకు సుబ్బారావ్ నవ్వి —

"నువ్వు రెండు పాత్రలు, ఏమీ తెలియకుండా నటించి, పైగా నంగనాచిలా నామీద ఆ నింద వేస్తావేం" అన్నాడు సుబ్బారావ్.

"అదేమిటి?" శకుంతల ఆశ్చర్యంగా.

తెరవెనుక సన్నివేశాన్ని కల్పించిన — కవిగా — తెరముందు నటీమణివిగా — మాటల మధ్యలో నవ్వుకుంటూ బసవరాజు క్రిందకుదిగి వెళ్ళిపోయాడు.

"మీరంతా కలిసి నా ప్రాణాలు తీశారు" అన్నాడు శ్రీపతి చెల్లెలి చెవిని మెలిపెట్టుతూ.

"అదిసరే బావగారూ! మీ పెండ్లికి కనీసం భోజనానికి పిలుస్తారా?" అని హేళనచేసిన సుబ్బారావ్ మాటకు సమాధానం చెప్పలేక —

"మీకు నమస్కారం పెడ్తాను" కొంచెం... అంటూ వెళ్ళబోయి ముందున్న కుర్చీ తగిలి బోర్లపడ్డాడు శ్రీపతి —

శకుంతల — సుబ్బారావ్ ఒక్కసారి నవ్వారు. శ్రీపతి ఆ బాధను తట్టుకొని తను నవ్వడం ప్రారంభించేసరికి శకుంతల ఎక్కిరించింది. కోపంవచ్చి లేచి కొట్టబోయేసరికి త్వరగా క్రిందకు పారిపోయింది. ఇద్దరూ నవ్వుకుంటూ శకుంతల వెళ్ళిన దిక్కుకే వారు వెళ్ళిపోయారు.

అన్ని
నొప్పులకు

అమృతాంజనము